


నేడు ఎస్‌ఎస్‌ఎల్వి- డి2 ప్రయోగం

అమ్మణ్ని ఆలయంలో ప్రత్యేక పూజలు



ప్రజాశక్తి - సూళ్లూరుపేట

శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి అమ్మవారు (అమ్మణ్ని)ని ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ గురువారం దర్శించుకుని పూజలు చేశారు. శుక్రవారం ఉదయం శ్రీహరికోట షార్ నుంచి ప్రయోగించనున్న ఎస్‌ఎస్‌ఎల్‌వి రాకెట్ ప్రయోగం విజయవంతం కావాలని వేడుకున్నారు. ఆలయం వద్ద ఛైర్మన్‌కు ఈవో ఆళ్ల శ్రీనివాసులురెడ్డి స్వాగతం పలికారు. ట్రస్టు సభ్యులు ముప్పాళ్ల చంద్రశేఖర్‌రెడ్డి చేతుల మీదుగా ఆలయ మర్యాదలు అందజేశారు. ఈ రాకెట్ ద్వారా మూడు ఉపగ్రహాలను కక్ష్యలోకి ప్రయోగిస్తున్నట్లు తెలిపారు.

పోలింగ్ బూత్ 231లో...

ఒకే పేరుతో 30 ఓట్లు

ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాలో అక్రమాలు
సిపిఎం పరిశీలనలో వెలుగులోకి...

పజాశక్తి - తిరుపతి బ్యూరో

శ్రీ గోవిందరాజస్వామి ఆర్ట్స్ కళాశాల పోలింగ్ కేంద్రం 231లో రూమ్ నంబర్ 112లో ఒకే పేరుతో 30 ఓట్లు నమోదయ్యాయి.. ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఈ అక్రమాలు సిపిఎం పరిశీలనలో వెలుగులోకి వచ్చాయి. గ్రాడ్యుయేట్ ఓటరు లిస్టులో సీరియల్ నంబర్ 1946 నుండి 1975 వరకు 30 ఓట్లు ఒకే పేరుతో జైనగర్‌లో 19-9-6/బి4 ఇంటి నందు గల జి భాస్కరరావు తండ్రి కుప్ప స్వామి నాయుడు రిటైర్డ్ ఎడ్యుకేషన్ ఆఫీసర్గా నమోదయి ఉన్నారు. ఆయన వయసు 70 సంవత్సరాలు. వరుసగా 8 పేజీలలో ఆయన పేరు నమోదై ఉంది. ఆధునిక సాంకేతికత ఉన్నప్పటికీ ఇంతటి అక్రమాలు చోటుచేసుకున్నాయి. ఎన్నిసార్లు విచారణ చేసినా, ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసిన లిస్టులో మాత్రం స్వచ్ఛత కనబడటం లేదు. కేంద్ర ఎన్నికల కమిషనర్, రాష్ట్ర పరిశీలకులు, జిల్లా కలెక్టర్ ప్రత్యేక కమిటీలు ఏమి చేశాయో అర్థం కాకుండా ఉంది. ఇటువంటి అక్రమ లిస్టులు అధికార పార్టీకి ఎన్నికలలో వరంగా మారనున్నాయి. ఇదే పోలింగ్ కేంద్రంలో సీరియల్ నెంబర్ 105, 270, 359, 646, 1275, 1362, 1503, 1541,1583, 1994, 20 58 రెండుసార్లు నమోదయి ఉన్నాయి. ఇంతటి అలసత్వానికి అవకతవకలకు పాల్పడిన వారిపై అధికారులు ఏమి చర్య తీసుకుంటారో చూడాల్సి ఉంది. అదేవిధంగా 220 పోలింగ్ కేంద్రంలో కూడా 21 మంది ఓటర్లు రెండుసార్లు నమోదయి ఉన్నారు. జిల్లాలోని 62 పోలింగ్ కేంద్రాలు పరిశీలన చేస్తే ఇంకెన్ని బయటపడతాయో చూడవలసి ఉంది.

మార్చి 18న ఎంఎల్‌సి ఎన్నికలు : కలెక్టర్

ఎన్నికల నియమావళి అమల్లోకి...

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

బ, ా ం ్ త ్ ఎన్నికల కమీషన్ శాసనమండలి ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ గురువారం విడుదల చేసిందని, ఎన్నికల నిర్వహణకు సిద్ధం కావాలని ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్ కుమార్ మీనా ఆదేశించారు. గురువారం ఉదయం జిల్లాలో ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వర్చువల్ విధానంలో అన్ని జిల్లాల కలెక్టర్ లతో సమీక్ష నిర్వహించగా స్థానిక కలెక్టరేట్ నుండి కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి, డి.ఆర్.ఓ. శ్రీనివాసరావు, నియోజకవర్గాల ఇ.ఆర్.ఓ. లు హాజరయ్యారు. ఈ నెల 16 న ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ మండలి ఎన్నికల నోటిఫికేషన్ జారీ, 27 న నామినేషన్ల ఉపసంహరణ, మార్చి 13 న పోలింగ్, మార్చి 16 న ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టనున్నామని అన్నారు. నేటి నుండే జిల్లాలో ఎన్నికల నియమావళి అమలులోకి రానున్నదని వివరించారు. మండలి ఓటర్లకు సంబంధించి గత డిసెంబర్ 30న ఫైనల్ రోల్ మేరకు



ఉపాధ్యాయ నియోజకవర్గ ఓటర్లు 5882, పోలింగ్ కేంద్రాలు 38, గ్రాడ్యుయేట్ నియోజకవర్గ ఓటర్లు 86906, పోలింగ్ కేంద్రాలు 62 వీటితో పాటు సహాయ పోలింగ్ కేంద్రాలు 37 ఉన్నాయని వివరించారు. క్లయిముల పరిశీలనకు సంబంధించి టీచర్స్ 168, గ్రాడ్యుయేట్స్ 1214 త్వరితగతిన పరిశీలించి పరిష్కరించానున్నామని వివరించారు. పోలింగ్ నిర్వహణ, కౌంటింగ్ శిక్షణ పి.ఓ. లకు, ఎ.పి.ఓ.లకు , ఓ.పి.ఓ. లకు, రూట్ ఆఫీసర్లకు శిక్షణ ఇవ్వనున్నామని, పోలీసు బందోబస్తు ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టనున్నామని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ ఏర్పాటు చేయనున్నామని అన్నారు.

'అంకెల గారడి బడ్జెట్'పై ఆగ్రహం

రైతు, వ్య.కా.సంఘాల నిరసనలు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్, గూడూరు

రైతు, వ్యవసాయ కూలీలకు నష్టం కలిగించే కేంద్ర బడ్జెట్‌పై ఎపి రైతుసంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో నిరసనలు తెలిపారు. తిరుపతి బిఎస్‌ఎన్‌ఎల్ కార్యాలయం వద్ద గురువారం ధర్నా నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులపై కక్షకట్టినట్లు వ్యవహరిస్తోందన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు భారీ ఎత్తున నిధులు తగ్గాయన్నారు. మద్దతు ధర చట్టబద్ధత చేయాలని, పండించిన అన్ని పంటలనూ ప్రభుత్వమే కొనుగోలు చేసేందుకు అవసరమైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకోవాలని కోరారు. దానికి పూర్తి భిన్నంగా కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ)కి కేవలం లక్ష రూపాయలు మాత్రమే కేటాయించిన్నారు. వ్యవసాయ అనుబంధ రంగానికి గత ఏడాది కంటే 7,307 కోట్లు తగ్గించిందన్నారు. ఎఫ్‌సిఐకి గత ఏడాది 2,87,194 కోట్లు కేటాయించగా, ఈ ఏడాది 1,97,350 కోట్లు కేటాయించారన్నారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా నాయకులు హేమలత, వ్యకాసం నాయకులు



వి.నాగరాజు, నాయకులు జయచంద్ర, సాయిలక్ష్మి, టి.సుబ్రమణ్యం, మునిరాజు, వేణు, మాధవ్, రవి, అక్బర్, అవోక్, ఎన్‌డి శ్రీను పాల్గొన్నారు.

గూడూరు హెడ్‌పోస్టాఫీసు ముందు ధర్నా జరిగింది. సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు నెల్లూరు యాదగిరి, నాయకులు జోగి శివకుమార్, పి.మణి, బివి రమణయ్య, ఆర్.శ్రీనివాసులు, టి.వెంకటరామిరెడ్డి, అడపాల ప్రసాద్, ఎస్‌కె కాలేషా, ఎంబేటి చంద్రయ్య పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి అన్యాయం : గల్లా జయదేవ్

ప్రజాశక్తి - రేణిగుంట



కేంద్ర బడ్జెట్ లో ఆంధ్రప్రదేశ్ కు అన్యాయం జరిగిందని గుంటూరు పార్లమెంటు సభ్యులు గల్లా జయదేవ్ మండిపడ్డారు. గురువారం లోక్ సభ బడ్జెట్లో ఎంపీ జిల్లా జయదేవ్ మాట్లాడుతూ ఏపీకి ప్రత్యేక హెూదానే తారక మంత్రమని అన్నారు. ఏపీకి ప్రత్యేక హెూదా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కర్ణాటకలోని అప్పర్ భద్రకు 5300 వేల కోట్ల రూపాయలు కేంద్రం కేటాయించిందన్నారు. అయితే పోలవరానికి కేంద్రం ఒక పైసా కూడా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పోలవరంపై 55,657 కోట్ల సవరించిన అ ం చ ్ న ా ల న ు ఆమోదించాలన్నారు. వైజాగ్ రైల్వే జోన్ ఊసే లేకపోవడం శోచనీయమన్నారు. వైజాగ్ విజయవాడ మెట్రో లైన్ పూర్తి చేయాలని విభజన చట్టంలో ఉందన్నారు. చట్టానికి కట్టుబడి వాటికి డబ్బుల కేటాయించి పూర్తి చేయాలని కోరారు. విభజన చట్టంలోని హామీలన్ని బుట్ట దాఖలు అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు.

మంత్రి నిర్మల సీతారామన్ రాజీనామా చేయాలి

తిరుపతి(మంగళం): అదానీ ఆర్థిక నేరాలపై హిండెన్ బర్గ్ నివేదిక వెల్లడించిన అంశాలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెంటనే తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని, అదే విధంగా గుజరాత్ అల్లర్లపై బీబీసీ రూపొందించిన డాక్యుమెంటరీపై నిషేధం ఎత్తివేసి, దీనిపై వెంటనే సుప్రీంకోర్టు జడ్జి నేతత్వంలో విచారణ చేపట్టి వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలని విసికె పార్టీ సౌత్ ఇండియా కోఆర్డినేటర్ బాలసింగం డిమాండ్ చేశారు. గురువారం తిరుపతి ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపికి దేశాన్ని పాలించే సామర్థ్యం అర్హత లేవని తొమ్మిదేళ్ల నరేంద్ర మోడీ పాలనతో తేటతెల్లమైందని ఎద్దేవా చేశారు. దేశంలో పేదల ఆకలి చావులు, నిరుద్యోగం, రైతుల ఆత్మహత్యలు, ఆర్థిక మాంద్యం, పారిశ్రామిక వ్యవసాయ సంక్షోభాలను దేశాన్ని అతలాకుతలం చేస్తుంటే మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులను మరింత సంపన్నులుగా ఎదగడానికి రెడ్ కార్పెట్ వేస్తున్నారని విమర్శలు గుప్పించారు. 2024 ఎన్నికల్లో బిజెపిని ఓడించడానికి ప్రజాస్వామిక శక్తులన్నీ ఐక్య పోరాటం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వీసీకే పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిటిఎం శివప్రసాద్, రాష్ట్ర కార్యదర్శులు మురుగేషన్, ప్రభు, భోగం రమేష్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి ముత్యాల మోహన్, స్టేట్ జాయింట్ సెక్రటరీ పాలకుంట శ్రీనివాసులు, స్థానిక నాయకులు చౌడయ్య, దయాలన్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమ అభ్యర్థులను గెలిపించుకోవాలి : కత్తి నరసింహారెడ్డి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

ఉపాధ్యాయ ఉద్యమాలకు, పోరాటాలకు అండగా నిలిచే ఉద్యమ అభ్యర్థులను రాబోయే ఎం ఎల్ సి ఎన్నికల్లో గెలిపించుకోవాలని ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి పిలుపునిచ్చారు. తిరుపతిలోని బైరాగి పట్టెడ ఎస్ టి యు కార్యాలయంలోఆయన ఎస్ టి యు, యుటిఎఫ్ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కత్తి నరసింహారెడ్డి మాట్లాడుతూ ఉద్యమ అభ్యర్థులను గెలిపించుకుంటే ఉద్యమాలకు సహకరిస్తూ ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం కషి చేస్తారని అన్నారు. తూర్పు రాయలసీమ నియోజకవర్గంలో పట్టపద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా సుదీర్ఘకాలం ఉపాధ్యాయ ఉద్యమంలో పనిచేసిన మీగడ వెంకటేశ్వర రెడ్డికి, ఉపాధ్యాయఉద్యోగ ఉద్యమాలకు సారథిగా పనిచేసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పొక్కిరెడ్డి బాబురెడ్డికి ఎస్ టి యు, యుటిఎఫ్, పిడిఎఫ్ ప్రజాసంఘాల మద్దతు ఉందని తెలిపారు. తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి



బాబు రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ ,ఐక్య ఉద్యమాలలో పనిచేసిన అనుభవంతో ఉపాధ్యాయ ,విద్యారంగ సమస్యల పరిష్కార నిమిత్తం ఉద్యమాలతో కలిసి పని చేస్తానని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకువచ్చిన అనేక విధానాల్లో ఉన్న ఇబ్బందులను ఎప్పటికప్పుడు చర్చించి పరిష్కారానికి అనేక ఉద్యమాల ద్వారా పోరాటాల్లో పాల్గొన్నానని, ఆ అనుభవంతోపాఠశాల విద్యారంగంలో ఉమ్మడి సర్వీస్ రూల్స్ అమలుకు కషి చేస్తానని పేర్కొన్నారు. ప్రైవేట్ ఉపాధ్యాయులకు ఉద్యోగభద్రత కల్పించేందుకు ,కార్పస్ పండు ఏర్పాటుతో ప్రత్యేక సందర్భాలలో వారికి జీతాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవడానికి కషి చేస్తానని హామీ ఇచ్చారు. యూనివర్సిటీలు, కళాశాలలో, అన్ని మేనేజ్మెంట్ పాఠశాలలో ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కషి చేయడంతో బాటు ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటానని, ప్రాథమిక స్థాయి నుండి యూనివర్సిటీ స్థాయి వరకు గల అధ్యాపకుల సమస్యలు తీర్చడంలో ముందుంటానని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్టియు రాష్ట్ర నాయకులు గాజులు నాగేశ్వరరావు యుటిఎఫ్ తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి కే ముత్యాల రెడ్డి నాయకులు ధనుంజయ నాయుడు, జగన్నాథం, వేణుగోపాల్, దేవరాల నిర్మల, రేణుక, దండు రామచంద్రయ్య, బండి మధుసూదన్ రెడ్డి, సురేష్, బిర్లా నాయుడు, హేమాద్రి బాబు, హరికష్ణ రెడ్డి, మురళీకష్ణ ,నాయక్, వాసు ,భాష, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

సమిష్టిగా ఉత్సవాలు జయప్రదం చేయండి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి శ్రీకాళహస్తి

అన్ని శాఖలు సమన్వయంతో, సమిష్టిగా మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలను జయప్రదం చేయాలని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక త్రినేత్ర అతిథి గహంలో ఎమ్మెల్యే మహాశివరాత్రి ఏర్పాట్లపై పలు శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాశివరాత్రి ఉత్సవాలకు మరో నాలుగు రోజుల గడువు ఉన్న నేపథ్యంలో నూరు శాతం ఏర్పాట్లు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యుత్, మంచినీరు, పారిశుద్ధ్యం, క్యూలైన్లు, పార్కింగ్ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. గత ఏడాది భద్రతపరమైన అంశంలో ఆలయ సెక్యూరిటీ, పోలీస్ విభాగం రెండూ విఫలమయ్యాయనీ, మరోసారి అలాంటి తప్పిదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ ఏడాది నిర్వహించే పర్వదినాన సుమారు మూడు లక్షల పైగా భక్తులు స్వామి



అమ్మవార్లను దర్శించుకునే అవకాశం ఉందనీ, ఆ మేరకు మౌళిక వసతులు ఏర్పాట్లు, భద్రతాపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా మహాశివరాత్రి రోజు ఆలయ సిబ్బంది, పోలీసుల ఓవరాక్షన్ ఎక్కువైపోతోందనీ, అది తగ్గించుకుని భక్తులకు సేవ చేయాలని సూచించారు. మహాశివరాత్రి ఉత్సవాల నేపథ్యంలో ఎవరైనా అవినీతికి పాల్పడ్డా, పొరపాట్లు చేసిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పాలక మండల ఛైర్మన్ అంజూరు శ్రీనివాసులు, ఈవో సాగర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ హైస్కూళ్లకు 'శ్రీసిటీ' వితరణ

రూ.16 లక్షల విలువైన 12 బోర్డులు పంపిణీ

ప్రజాశక్తి - సత్యవేడు రూరల్

శ్రీసిటీ ఫౌండేషన్ చొరవతో ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన, అధునాతన విద్యను అందించే ప్రయత్నంలో, తమ కార్పొరేట్ సామాజిక చర్యల్లో భాగంగా శ్రీసిటీలోని టిహెచ్‌కె ఇండియా పరిశ్రమ పరిసర మూడు ప్రభుత్వ స్కూళ్లకు స్మార్ట్ డిస్‌ప్లే బోర్డులను వితరణగా ఇచ్చింది. గురువారం నిర్వహించిన ఓ ప్రత్యేక కార్యక్రమంలో మాదనపాలెం ఉన్నత పాఠశాలకు రెండు, చెరివి ప్రాథమికోన్నత పాఠశాలకు ఒకటి, ఇరుగుళం ఉన్నత పాఠశాలకు ఐదు బోర్డులను కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ షుసాకు ఇషిహార అందచేశారు. ఈ సందర్భంగా షుసాకు ఇషిహార మాట్లాడుతూ అభ్యసన బోధనలో సాంకేతికతను ఉపయోగించడం ద్వారా ప్రాథమిక విద్యా బోధన విధానంలో మంచి మార్పులు వస్తాయని వ్యాఖ్యానించారు. తరగతిలో పాఠ్యాంశాల బోధనకు స్మార్ట్ బోర్డ్‌లను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని సూచించారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ఓ ప్రకటనలో అభినందించారు.





అభివృద్ధి పనులు మార్చి 31కల్లా ముగించాలి : చెవిరెడ్డి

క్యాంపస్ : 'పల్లెల్లో అభివద్ధి పనులను పరుగులు పెట్టించాలి.. అభివద్ధికి అవసరమైన డబ్బులు ఇచ్చినా సకాలంలో పనులు పూర్తి చేయకపోవడం అక్కడి అధికారుల నిర్లక్ష్య వైఖరిగా పరిగణిస్తున్నా.. అభివద్ధి విషయంలో చిత్త శుద్దిగా పనిచేయని అధికారులు గౌరవంగా తప్పుకోండి.. పల్లెల్లో అభివద్ధి పనులు జరగకుంటే ప్రజలకు ఏమి సమాధానం చెప్పాలి.. పల్లెల అభివద్ధికి సరిపడ డబ్బులు తేవడానికి నేను ఎంతైనా కష్టపడతాను.. మీరు ఆ పనులు సకాలంలో పూర్తి చేయించడానికి సిద్దంగా ఉండాలి.." అంటూ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అధికారులను హెచ్చరించారు. తిరుపతి రూరల్ మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం చంద్రగిరి నియోజకవర్గంలో జరుగుతున్న అభివద్ధి పనులపై సమీక్షించారు. తుడా తరపున నియోజకవర్గ వ్యాప్తంగా జరిగే అభివద్ధి పనులపై చర్చించారు. చంద్రగిరి నియోజకవర్గ వ్యాప్తంగా చేపట్టిన 743 అభివద్ధి పనుల్లో ఎక్కడ పనులు పూర్తి చేసినా వారం రోజుల వ్యవధిలో కాంట్రాక్టర్లకు డబ్బులు చెల్లించాలన్నారు.పంచాయతీ రాజ్ శాఖ ఎస్ ఈ శంకర్ నారాయణ, ఆర్ డబ్ల్యు ఎస్ ఈఈ విజయకుమార్, తుడా ఎస్ఈ వరదారెడ్డి, ఈఈ కష్ణారెడ్డి, ఇరిగేషన్ ఈఈ వీరశివారెడ్డి పలువురు డీఈ, ఏఈఈలు పాల్గొన్నారు.

వైఎస్ఆర్‌సిపి కార్యాలయానికి భూమిపూజ

ప్రజాశక్తి - రేణిగుంట

విమానాశ్రయ మార్గంలోని సెల్కాన్ కంపెనీకి ఎదురుగా తిరుపతి జిల్లా వైఎస్ఆర్ పార్టీ కార్యాలయానికి శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, వైకాపా జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి టెంకాయ కొట్టి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్రంలోనే ఎక్కడలేని విధంగా వైఎస్సార్ పార్టీ కార్యాలయాన్ని నిర్మిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కలపాటి హరిప్రసాద్ రెడ్డి పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్ సర్పంచ్ నగేషం మండల కోఆప్షన్ సభ్యులు సభ్యులు సుభాన్ రాజా ముస్లిం మైనార్టీ మండల అధ్యక్షుడు అబ్దుల్ ఖదీర్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అలీ పాల్గొన్నారు.శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎంఎల్ఎ బియ్యపు మధుసూదన్‌రెడ్డి ముస్లీం మైనార్టీల పక్షపాతి అని మండల కోఆప్షన్ సభ్యులు సుభాన్‌రాజా, అబ్దుల్ ఖాదీర్ స్పష్టం చేశారు. భూమిపూజ కార్యక్రమంలో పాల్గొనడానికి ఎంఎల్ఎ విచ్చేయగా శాలువాతో సన్మానించి చిత్రపటాన్ని బహుకరించారు.

అడ్డంకులు సృష్టించమని...

ఏ రాజ్యాంగంలో ఉంది..?

'యువగళం' పాదయాత్రలో నారా లోకేష్

ప్రజాశక్తి - జీడీనెల్లూరు (చిత్తూరు జిల్లా)

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 'యువగళం' పాదయాత్రకు అడుగడుగునా అవాంతరాలు ఎదురవుతూనే ఉన్నాయి. బహిరంగసభలకు అనుమతి లేదంటూ వాహనాలను అడ్డుకుంటూ, మైకులు లాక్కుంటూ పోలీసులు అడ్డంకులు సృష్టిస్తూనే ఉన్నారు. పలమనేరు నుంచి ఆటంకాలు ఎదురవుతూనే ఉన్నా, పాదయాత్ర ఆగకుండా కొనసాగుతూనే ఉంది. జీడీనెల్లూరు మండలంలో పాదయాత్ర గురువారం 14 కిలోమీటర్లు సాగింది. ఈ నియోజకవర్గంలో నాలుగు రోజుల పాటు 64 కిలోమీటర్లు పూర్తి చేయనున్నారు. ఆవలకొండ వద్ద ఐదు కోట్ల వ్యయంతో నిర్మించిన దర్గాను నారా లోకేష్ ప్రారంభించారు.

లోకేష్‌ను అడ్డుకున్న పోలీసులు

చిత్తూరు జిల్లా గంగాధరనెల్లూరు నియోజకవర్గ పరిధిలో బంగారెడ్డిపల్లి పంచాయతీ సమిసిరెడ్డిపల్లిలో బహిరంగసభ జరగాల్సిఉ ంది. అయితే మైక్‌కు అనుమతులు లేవంటూ అడ్డుకున్నారు. దీంతోకార్యకర్తలకు, పోలీసులకు మధ్య వాదోపవాదాలు జరిగాయి. 'మీటింగ్ ప్రాంగణం కూతవేటు దూరంలో ఉంది. అనుమతి ఇవ్వండి.. ఇలా అడ్డుకోమని ఏ రాజ్యాంగంలో ఉంది' అని లోకేష్ వేడుకున్నారు. వాదోపవాదాల తరువాత పోలీసులు సభ ప్రాంగణానికి దారి వదిలారు.

పాదయాత్ర సాగిందిలా...

యువగళం పాదయాత్ర గంగాధరనెల్లూరు మండలంలోని దేవళంమిట్ట కడపగుంట మీదుగా ప్రారంభమయ్యింది. బంగారెడ్డిపల్లి పంచాయతీ సమిసిరెడ్డిపల్లి దగ్గర ప్రజలతో లోకేష్ మాట్లాడే ప్రయత్నం చేయడంతో పోలీసులు మైక్ లాక్కునే ప్రయత్నం చేయడంతో వాదోపవాదాలు జరిగాయి. అడ్డంకులు సృష్టించినా తన యాత్ర కొనసాగిస్తానని నారా లోకేష్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. భోజన విరామం అనంతరం ఆరిమాకలపల్లి గ్రామానికి చెందిన పవన్ సైకిల్ గుర్తు ఉన్న జెండాలను రోడ్డుపై వినూత్నంగా కట్టడంతో కొంత సమయం ఆగి వారిని పలకరించారు. ఆవలకొండలో దర్గాను ప్రారంభించారు. తూగుండ్రం గ్రామంలో మహిళలు హారతులు ఇచ్చారు. తాటిమాకుల కండ్రిగ గ్రామంతో గురువారం పాదయాత్ర ముగియనుంది. పాలసముద్రం మండలంలోకి ప్రవేశించి రంగాపురం క్రాస్‌లోనే పబ్బంమిట్టలో రాత్రి బస చేయనున్నారు. ఆయన వెంట మాజీ మంత్రి అమరనాథరెడ్డి, జిల్లా ఇన్‌ఛార్జి పులివర్తినాని, నాయకులు పాచిగుంట మనోహర్‌నాయుడు, భీమినేని చిట్టిబాబునాయుడు, గురుసాల కిషన్‌చంద్, స్వామిదాస్, దేవసుందరం కృష్ణమనాయుడు, కటికపల్లి శంకర్, తలారి రెడ్డెప్ప, అంజద్‌అలీ పాల్గొన్నారు.

అలరించిన ఎన్టీఆర్ వేషధారణ

చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులను కార్యకర్తలను ఉత్సాహంతో ఉత్తేజపరుస్తూ ఎన్టీఆర్ వేషధారణతో చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు మండలం కడపగుంట గ్రామానికి చెందిన ఎన్ త్యాగరాజు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

ప్రతిరోజూ అడ్డుకోవడమే పనా... : అమరనాథ్‌రెడ్డి

'నిన్న, నేడూ ఇదే పరిస్థితి.. ప్రతిరోజూ అడ్డుకోవడమే పోలీసుల పనా.. ఇది చట్టబద్ధమైన పోలీసు వ్యవస్థా? జగన్‌రెడ్డి పోలీసు వ్యవస్థా... మా కార్యకర్త బాషా చేతిలో హ్యాండ్‌మైక్ ఉంటే కొట్టి మరీ లాక్కున్నారు..' అని మాజీ మంత్రి అమరనాథ్‌రెడ్డి మండిపడ్డారు. పాదయాత్ర ప్రాంగణం నుంచే అమరనాథ్‌రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ కార్యకర్తలపై చైన్‌స్నాచర్స్ మాదిరి మైక్ లాక్కుని రక్తగాయాలయ్యేలా చేయడం ఏంటి? అని ప్రశ్నించారు. ఈ దుశ్చర్య వెనుక ఇంటిలిజెన్స్ డిజిపి, జగన్‌రెడ్డి ఉన్నారన్నారు. ప్రశాంతంగా కొనసాగుతున్న పాదయాత్రపై పోలీసులు జులుం ప్రదర్శించి అలజడులు రేపుతున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో వైసిపికి శవయాత్రే దిక్కన్నారు. దుశ్చర్యలు ఆపకుంటే ప్రజలే తిరగబడి కొడతారన్నారు







'బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర' ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని గురువారం వివి మహల్ రోడ్‌లో ఉన్న బ్యాంకు వద్ద తిరుపతి బ్యాంకు ఎంప్లాయిస్ కోఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్షులు విజయభాస్కర్, కార్యదర్శి జె ధన్వంత కుమార్ మాట్లాడుతూ బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం శోచనీయమన్నారు. ఉద్యోగుల చేత ఎక్కువ పనులు చేయించుకోవడమే



కాకుండా ఖాళీలను భర్తీ చేయడం లేదని విమర్శించారు. ద్వైపాక్షిక ఒప్పందాలను అమలు చేయడం లేదని సూచించారు. పని భారం పెరిగి బ్యాంక్ ఉద్యోగులు అనారోగ్యానికి గురవుతున్నారని వెల్లడించారు. హెచ్ ఆర్, ఐ ఆర్ లు ఇవ్వడం లేదన్నారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగులను నియమించుకోవడం పట్ల ఖాతాదారుల ఖాతాలకు భద్రత లేకుండా పోయిందన్నారు. దేశవ్యాప్తంగా గురు, శుక్రవారాల్లో బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర ఉద్యోగులు సమ్మె చేస్తున్నారని, వారికి తమ మద్దతు ఉంటుందన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో బ్యాంకు ఉద్యోగులు నరసింహులు, లక్ష్మీపతి, నందగోపాల్ ,యగ్నేష్ బాబు, బ్యాంకు సిబ్బంది దేవి ప్రియ, ప్రసాద్ రావు, షేక్ బాషా, సాయి మణికంఠ, మాధవ్, గురు, సువర్ణ, మంజుల దేవి పాల్గొన్నారు.

అధునాతన సౌకర్యాలతో నడకదారి

రూ.25 కోట్లతో నూతన షెల్టర్లు ఏర్పాటు

ప్రజావక్తి - తిరుపతి బ్యూరో

శ్రీవారి భక్తులు నడకదారిలో ఏమాత్రం ఇబ్బందిపడకుండా, వర్షానికి, ఎండకు ఇబ్బంది పడకుండా అధునాతన సౌకర్యాలతో టిటిడి మరమ్మతులు చేపట్టి అందుబాటులోకి తెచ్చింది. రూ.25 కోట్లతో పాడైపోయిన షెల్టర్లను తొలగించి వాటి స్థానంలో కొత్త షెల్టర్లను ఏర్పాటుచేసింది. నడకదారిలో భక్తులకు అవసరమైన విశ్రాంతి సముదాయాలు, టాయిలెట్లు, తాగునీటి జలప్రసాద కేంద్రాలను అవసరమైన దగ్గర ఏర్పాటు చేశారు. ఇపుడున్న షెల్టర్లను పిల్లర్లతో సహా తొలగించి, వాటి స్థానంలో కొత్తవాటిని నిర్మించింది. నడకదారిలో భక్తుల రద్దీ తక్కువగా ఉన్న సమయంలో మరమ్మతు పనులను వేగంగా చేపట్టింది. దీంతో భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మెట్ల మార్గాన్ని అభివద్ధి చేయడంపై ఏపీ బీజేపీ నేత విష్ణువర్ధన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. 'తిరుమలకు వెళ్లే నడకదారిని చక్కగా అభివద్ధి చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలికి అభినందనలు. చాలా దేవాలయాల్లో భక్తులు ఇచ్చిన నిధులు బ్యాంకులో ఉన్నాయి. ఆ ఆలయాలకు వాటిని ఉపయోగిస్తే మంచిది' అని ట్వీట్ చేశారు. అలిపిరి నుంచి తిరుమల వరకు మొత్తం 3 వేల 550 మెట్లు ఉంటాయి 7.5 కిలో మీటర్ల దూరమున్న నడక దారిలో.. చివరి మెట్టు వరకూ భక్తులు తడవకుండా షెల్టర్లు ఉన్నాయి. ప్రస్తుతం ఉన్న నడకదారిపై భక్తుల నుంచి ఎటువంటి ఫిర్యాదులు లేకపోయినా.. అక్కడక్కడా పాడవడం, వర్షం వస్తే భక్తులు తడిచే అవకాశం ఉండటంతో.. నడకదారిని అభివద్ధి చేయాలని టీటీడీ మరమ్మతు పనులకు శ్రీకారం చుట్టింది. అధునాతన సౌకర్యాలతో కూడిన నడకదారిని అందుబాటులోకి తీసుకొచ్చింది.

సచివాలయంలో ఫ్యానుల కొరత

ప్రజాశక్తి- తొట్టంబేడు

సాధారణంగా చిన్నపిల్లలు టీకాలంటేనో, సూదులు అంటేనో భయపడుతూ ఏడుస్తారు. అయితే అందుకు భిన్నంగా ఇక్కడ చిన్న పిల్లలు గుక్క పెట్టి ఏడుస్తున్నారు. వివరాల్లోకి వెళితే తొట్టంబేడు సచివాలయం- 2 కు సంబంధించి సచివాలయానికి ఆనుకొనే పక్కనే మరొక గదిని తొట్టంబేడు పంచాయతీ అధికారులు గత రెండు నెలలుక్రితం అద్దెకి తీసుకున్నారు. తొట్టంబేడు పంచాయితీ మేజర్ పంచాయతీ కావడంతో ఇక్కడ వాలంటీర్లు సమావేశాలు నిర్వహించుకోవడానికి అనుకూలంగా ఉంటుందని అదనపు గదిని తీసుకున్నట్లు సమాచారం. ఆ అదనపు గదిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది వైద్య సేవలను కూడా అందిస్తున్నారు. దీనిలో భాగంగా బుధవారం చిన్న పిల్లలకు టీకాలు వేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ గదిని అద్దెకుతీసుకున్నప్పటి నుండి ఆ కార్యాలయంలో ఫ్యాన్లు ఏర్పాటు చేయలేదు. దీంతో బుధవారం టీకాలు వేయించుకోవడానికి వచ్చిన చిన్న పిల్లలు ఉక్కపోతకు తట్టుకోలేక ఏడుస్తూ కనిపించారు. గ్రామాలను అభివద్ధి చేస్తున్నామని చెప్పుకుంటున్న పంచాయతీ అధికారులు తమ కార్యాలయంలో ఫ్యాన్లు వేసుకునే దానికి దిక్కు లేదంటూ చిన్నపిల్లల తల్లిదండ్రులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సచివాలయం ఆదనపు గదిలో ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

రైతన్నను విస్మరిస్తే నూకలు చెల్లుతాయి

తిరుపతి టౌన్ : పార్లమెంట్‌కు ఎన్నికలు సమీపిస్తున్న వేళ కేంద్ర బడ్జెట్‌లో రైతులకు నిధుల కేటాయింపులో కోతకోస్తే ప్రతిఘటన తప్పదని రైతుసంఘాల సమాఖ్య ప్రతినిధులు హెచ్చరించారు. గురువారం ఎపి రైతుసంఘం ఆధ్వర్యంలో తిరుపతి ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో రైతుసంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.జనార్ధన్ అధ్యక్షతన కేంద్ర బడ్జెట్‌లో 'రైతులకు అన్యాయం' అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. రైతుసంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు మాంగాటి గోపాల్‌రెడ్డి, రైతుసేవా సంఘం నేత టి.ఆదికేశవరెడ్డి, తెలుగు రైతు నాయకులు ఇ.శివకోటిరెడ్డి, అఖిల భారత కిసాన్ మజ్దూర్ యూనియన్ నాయకులు ఆర్.వెంకయ్య పాల్గొన్నారు. బడ్జెట్‌లో ఎరువుల సబ్సిడీ, ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్‌యోజన, ఫసల్‌బీమా యోజనతో పాటు నీటి ప్రాజెక్టులకు సైతం బడ్జెట్‌లో కేటాయింపులు పూర్తిగా తగ్గించేశారన్నారు. డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు గిట్టుబాటు ధర నీటి మూటే అయ్యిందన్నారు. గ్రామీణ ఉపాధి హామీకి బడ్జెట్ కేటాయింపుల్లో 33 శాతం కోత విధించారన్నారు. ఎ.మంజునాథ్, వెంకటరత్నం, సంక్రాంతి వెంకటయ్య, అయ్యప్పనాయుడు పాల్గొన్నారు.

పొన్నారావును పరామర్శించిన చలపతి నాయుడు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

ఏర్పేడు మండల టీడీపీ అధ్యక్షుడు డాక్టర్ నైనారు పొన్నారావును ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు పరామర్శించారు. పొన్నారావు మోకాళ్లు నొప్పి సమస్యతో బాధపడుతూ ఇటీవల చెన్నైలోని అపోలో హాస్పిటల్ లో శస్త్ర చికిత్స చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన స్వగ్రామమైన జంగాలపల్లెలో విశ్రాంతి తీసుకుంటున్న పొన్నారావును గురువారం గాలి చలపతి నాయుడు పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పొన్నారవు త్వరగా కోలుకోవాలని అకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల పార్టీ



అధ్యక్షుడు గాలి మురళీ నాయుడు, సీనియర్ నాయకులు రామకష్ణ నాయుడు, ఘట్టమనేని శంకర నాయుడు, ఎస్సీ సెల్ నాయకులు మెరిమి వెంకటసుబ్బయ్య, బీసీ సెల్ నాయకులు భయ్యా రెడ్డి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం

ప్రజాశక్తి - శ్రీకాళహస్తి రూరల్

మండలంలోని అక్కుర్తి పంచాయతీ ఓబులయపల్లి గ్రామంలో గురువారం శ్రీకాళహస్తి ప్రాజెక్ట్ ఐ.సి.డి.ఎస్ సూపర్వైజర్ బజావతి ఆధ్వర్యంలో బాల్యవివాహాలు నిర్మూలనపై గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న బజాపతి మాట్లాడుతూ ప్రతి ఒక్క తల్లిదండ్రులు లింగభేదం లేకుండా తమ పిల్లలను పెంచాలని, అలాగే ప్రతి ఒక్క విషయంలో ఆడ మగ, అనే తేడా లేకుండా సమానత్వం కల్పించాలని తెలిపారు. ముఖ్యంగా బాల్యవివాహాలు చేయటం వలన పిల్లలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటారని తెలిపారు. బాల్యవివాహాలు చట్టపరంగా నేరమని,ఎవరైనా ప్రోత్సహిస్తే లక్ష రూపాయలు వరకు జరిమానతో పాటు 5 సంవత్సరాలు జైలు శిక్షకు పాత్రులు అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్త చామండేశ్వరి పాల్గొన్నారు.

దారి ఆక్రమణలను తొలగించాలి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం):తిరుపతి రూరల్ మండలం శ్రీనివాసపురం పంచాయతీ ఏడవ వార్డులోని టెలిఫోన్ కాలనీలో సంవత్సరాలుగా ఉపయోగిస్తున్న దారిని హద్దులు మార్చి గిఫ్ట్ డిడ్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసి దారిని ఆక్రమించి నిర్మాణాలను చేపడుతున్నారని కాలనీ నివాసి పవన్ కుమార్ తెలిపారు. గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పవన్ కుమార్ మాట్లాడుతూ గతంలో అవిలాల లెక్కదాకాల సర్వేనెంబర్ 330/1, 330/2 లో ఎం. రెడ్డప్ప సబ్ రిజిస్టర్ డాక్యుమెంట్ నెంబర్ 4964/1996 ద్వారా 20 సెంట్లు భూమిని కొనుగోలు చేశామని ఆనాడు తాము కొన్న స్థలానికి ఉత్తరం వైపుగా దారిని డాక్యుమెంట్ లో కనబరిచారన్నారు. అయితే ఎం. ఆనంద్ రెడ్డి అనే వ్యక్తి హద్దులు మార్చి, కొత్త హద్దులను సష్టించి ఉన్న డాక్యుమెంటును అడ్డుపెట్టుకొని బాట దారిలో నిర్మాణాలు చేపడుతున్నారని, ఈ విషయాన్ని కాలనీవాసులందరూ వెళ్లి ప్రశ్నించినా ఫలితం లేకుండా పోతొందన్నారు. ఈ విషయాన్ని స్థానిక పంచాయతీ కార్యదర్శి దష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడంలేదని తెలిపారు.

'నారాయణ' విద్యార్థి మృతిపై విచారణ జరపాలి

గూడూరు : నారాయణ ఇంజినీరింగ్ కళాశాలలో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థి మృతిపై విచారణ జరపాలని విద్యార్థిసంఘాలు డిమాండ్ చేశాయి. నారాయణ కళాశాలలో ఇది రెండో ఆత్మహత్యని పేర్కొన్నారు. ప్రెస్‌క్లబ్‌లో ఎబివిపి, వైఎస్ఆర్‌సిపి, భగత్‌సింగ్ స్టూడెంట్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ తల్లిదండ్రుల గొడవల వల్లే విద్యార్థి చనిపోయాడని కళాశాల వారు తప్పుడు ప్రచారం చేయడం సబబు కాదన్నారు. సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాయకులు కార్తీక్, చిన్న, వెంకటేష్, నిఖిల్‌సాయి, శివ, శంకర్ పాల్గొన్నారు.

బిజెపిని గద్దెదింపాలి: చింతామోహన్

ప్రజాశక్తి -గూడూరు

దేశంలో నిత్యావసర సరుకులపై అధిక రేట్లకు కారణమైన బిజెపి ప్రభుత్వాన్ని కూలగొట్టాలని మాజీ కేంద్రమంత్రి చింతామోహన్ పిలుపునిచ్చారు. గూడూరు పట్టణంలో టవర్ క్లాక్ సెంటర్ నందు ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ దేశంలో సామాన్య బడుగు బలహీన వర్గాల ప్రజలు బతకడానికి ఇబ్బందులు పడుతున్నారని, దీనికి కారణం బిజెపి ప్రభుత్వం మాత్రమేనని విమర్శించారు. అలాగే రాష్ట్రంలో సైతం వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఒంటెద్దు పోకడకు పోయి రాష్ట్రాన్ని రాష్ట్ర అభివద్ధిని నాశనం చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. వీటికి ప్రత్యామ్నాయం ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని, రాహుల్ గాంధీ చేపట్టిన జోడోయాత్రతో కాంగ్రెస్‌కు పూర్వ వైభవం రానుందన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు పంట శ్రీనివాసులు రెడ్డి, పూల చంద్రశేఖర్ పాల్గొన్నారు.

త్వరలోనే ఇఎస్ఐ హాస్పిటల్స్ నిర్మాణం

తిరుపతి టౌన్ : త్వరలోనే ఇఎస్ఐ ఆస్పత్రుల నిర్మాణం చేపట్టనున్నట్లు ఎంపీ డాక్టర్ గురుమూర్తి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఇఎస్ఐసి డైరెక్టర్ డాక్టర్ రాజేంద్రకుమార్‌కు విన్నవించినట్లు తెలిపారు. సూళ్లూరుపేట రీజియన్‌లో అనేకమంది పారిశ్రామిక కార్మికులు, వారి కుటుంబాలకు ప్రయోజనం చేకూర్చేలా వంద పడకల ఇఎస్ఐ ఆస్పత్రిని భవిష్యత్‌లో 300 పడకలతో అప్‌గ్రేడ్ చేయాలన్నారు. రాష్ట్రంలో ఎనిమిది ఇఎస్ఐ ఆస్పత్రులు, 18 కొత్త డిస్పెన్సరీలు, శ్రీసిటీలో ఒక ఇఎస్ఐ ఆస్పత్రి ఏర్పాటుకు సూత్రప్రాయంగా ఆమోదం తెలిపినట్లు పేర్కొన్నారు. టిటిడి, నాయుడుపేట, సత్యవేడు, వరదయ్యపాళెం, చిల్లకూరు, ముత్తుకూరుల్లో కొత్త దవాఖానాలను త్వరగా ప్రారంభించాలని కోరారు.

రైల్వే, జాతీయ రహదారులపై సమీక్ష

తిరుపతి టౌన్ : రైల్వే, జాతీయ రహదారులకు సంబంధించి భూసేకరణ, పరిహార పంపిణీ, బడ్జెట్ విడుదల పలు అంశాలపై గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పిఎంజి, న్యూఢిల్లీ నుంచి కేంద్ర అధికారులు వర్చువల్ వీడియో కాన్ఫరెన్స్‌లో సమీక్షించారు. రాష్ట్ర ముఖ్య కార్యదర్శి డాక్టర్ జవహర్‌రెడ్డి, రహదారులు భవనాల శాఖ సెక్రటరీ ప్రద్యుమ్న, జేసీ డికె బాలాజీ హాజరయ్యారు. తిరుపతి జిల్లాలో నడికుడి-శ్రీకాళహస్తి మధ్య రైల్వే లైనుకు సంబంధించిన 250 ఎకరాల భూములకు సంబంధించిన పరిహారం బడ్జెట్ విడుదల గురించి రోడ్లు భవనాల సెక్రటరీ ప్రద్యుమ్న కేంద్ర అధికారులను కోరారు.

ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

కోట : క్షేత్రస్థాయిలో ప్రజలకు ఉచిత కంటి చూపు పరీక్షలు, మెగా వైద్య శిబిరం అందుబాటులోకి రావడం సంతోషం దాయకం అని నవ్యంధ్రప్రదేశ్ రజక సంఘం రాష్ట్ర నాయకులు కనుపూరు జగదీష్ అన్నారు.ఈ సందర్భంగా గురువారం కోట మండలంలోని షాదీ మంజిల్ నందు కనుపూరు. జగదీష్ ఆధ్వర్యంలో శ్రీ దర్శిని ఆసుపత్రి డాక్టర్ శ్రీకాంత్ వారి సహాయార్థంతో ఉచిత కంటి వైద్య శిబిరం, మెగా వైద్య శిబిరంను ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో నెల్లూరు ఎల్వి. ప్రసాద్ నేత్రాలయ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.

సీఎం జగన్ ది డైవర్షన్ పాలిటిక్స్: సుగుణమ్మ

తిరుపతి(మంగళం): రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేస్తున్నది డైవర్షన్స్ పాలిటిక్స్ అని తిరుపతి మాజీ శాసన సభ్యురాలు మన్నూరు సుగుణమ్మ వ్యాఖ్యానించారు. గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ విభజింపబడ్డ ఆంధ్రప్రదేశ్ కు రాజధానిగా అమరావతిని ఏర్పాటు చేయడానికి ఆనాడు ప్రతిపక్ష నేతగా ఉన్న సీఎం జగన్ శాసనసభలో సమ్మతించి నేడు అధికారంలోకి రాగానే రాజధాని విషయంలో మాట మారుస్తూ రాష్ట్ర ప్రజలను డైవర్షన్స్ చేస్తున్నాడని అన్నారు. శివరామకష్ణ కమిటీ ద్వారా నూతన రాష్ట్రానికి అమరావతిని రాజధానిగా ఏర్పాటు చేసుకోవడానికి ఆనాడు కేంద్రం నుండి 2500 కోట్లతో 2017 ఏప్రిల్ 23న ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా శిలాఫలకం వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రజనీకాంత్, మహేష్, ఆముదాల తులసీరామ్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగుగంగ కాల్వలో పడి యువకుడి మృతి

ప్రజాశక్తి -తొట్టంబేడు

ప్రమాదవశాత్తు తెలుగుగంగ కాల్వలో పడి ఓ యువకుడు మృతిచెందిన సంఘటన తొట్టంబేడు మండలంలోని కొన్నలి సమీపంలో గురువారం జరిగింది. తొట్టంబేడు ఎస్ఐ రాఘవేంద్ర కథనం మేరకు బీహార్ రాష్ట్రానికి చెందిన సోను (16) బతుకుతెరువు కోసం శ్రీకాళహస్తి వచ్చి ఇక్కడే గృహనిర్మాణాల్లో టైల్స్ వేసే పని చేస్తుండేవాడు. మిత్రులతో కలిసి టైల్స్ వేసే పని కోసం కొన్నలి వెళ్లిన సోను స్నానం చేసేందుకు తెలుగుగంగ కాలువలో దిగాడు. ఈత రాకపోవడంతో నీటి ఉధతికి కొట్టుకుపోయాడు. మిత్రులు స్థానికుల సహకారంతో తొట్టంబేడు పోలీసులకు సమాచారం అందించారు. ఎస్ఐ రాఘవేంద్ర సిబ్బందితో కలిసి కాలువ నుంచి మతదేహాన్ని వెలికితీయించి పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాళహస్తి వైద్యవిధాన పరిషత్ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాఘవేంద్ర తెలిపారు.

గూడూరును అభివృద్ధిపథంలో తీసుకెళతా : పాశం

గూడూరు : గూడూరును అభివృద్ధిపథంలో తీసుకెళతానని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పాశం సునీల్‌కుమార్ అన్నారు. పాదయాత్ర నాలుగో రోజు ఇందిరానగర్‌లో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట రుద్రరాజు సుధాకర్‌రాజు పాల్గొన్నారు.



'విలు విద్యలో ప్రతిభ చూపిన శ్రీచైతన్య విద్యార్థి

ప్రజాశక్తి - తొట్టంబేడు

శ్రీకాళహస్తి పట్టణంలోని ఎస్. వి. ఎ ప్రభుత్వ డిగ్రీకళాశాల మైదానంలో గత మూడు రోజులుగా జరుగుతున్న రాష్ట్రస్థాయి విలు విద్య పోటీలలో పట్టణంలోని శ్రీచైతన్య పాఠశాల (బ్రాంచి-3)లోని పదవ తరగతి విద్యార్థిని సి.వైష్ణవి ప్రతిభ కనబరిచింది. రాష్ట్ర స్థాయి అండర్-19 విలు విద్య విభాగంలో రాష్ట్రస్థాయిలో 2వ స్థానం దక్కించుకుంది. ఈ సందర్భంగా సిల్వర్ మెడల్, ప్రశంసా పత్రంను ఆమెకు అందజేశారు. తిరుపతి జోన్ అకడమిక్ కో ఆర్డినేటర్ బాలాజీ,పాఠశాల డీన్ కేదార్నాథ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధిపై అవగాహన

తొట్టంబేడు : మండలంలోని రౌతుసూరమాల పాఠశాలలో కుష్టు వ్యాధిపై అవగాహనా కార్యక్రమాన్ని ఫ్యామిలీ ఫిజీషియన్ డాక్టర్ గిరిజ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలనలో భాగంగా స్పర్శ లెప్రసీ అవగాహనా కార్యక్రమం గాంధీ మహాత్ముని వర్ధంతిని పురస్కరించుకుని జనవరి 30 తేదీ నుంచి ఫిబ్రవరి 13 వ తేదీవరకు జరుగుతుందని తెలిపారు. కుష్టువ్యాధి శాపం వలనో, పాపం వలనో రాదని,మైక్రో బాక్టీరియలెప్రె అనే సూక్ష్మజీవి కారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ కామరాజు, వి హెచ్ ఎన్ సంపూర్ణ, ఎఎన్ఎం నాగరాజమ్మ,హెల్త్ అసిస్టెంట్ రమేష్, టీచర్ హేమాంబరధర రావు పాల్గొన్నారు.

యువతకు వాలీబాల్ కిట్లు పంపిణీ

ప్రజాశక్తి -తొట్టంబేడు

మండలంలోని పూడి గ్రామ బి.సి కాలనీ యువతకు గత సంవత్సరంలో క్రికెట్,వాలీబాల్ కిట్లను కన్వీనర్ రైట్స్ రాష్ట్ర కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి ఇచ్చారు.వాలీబాల్ కిట్లు పాడై పోవడంతో మరల కొత్త వాలీబాల్ కిట్లను భరత్ అందజేశారు. ఆట వస్తువులు యువతకు కావాల్సి ఉంటే ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తన వంతు సాయం అందిస్తానని భరోసా కల్పించారు.

నట్టల నివారణ మందు పంపిణీ

పిచ్చాటూరు: పాడి రైతులకు ప్రభుత్వం అందిస్తున్న నట్టల నివారణ మందులను వినియోగించుకోవాలని డాక్టర్ మంజుల పేర్కొన్నారు.గురువారం మండలం లోని సిద్ది రాజు కండ్రిగ లో 35 లేగ దూడలకు నట్టల నివారణ మందు అధించారు. నట్టల నివారణ మందు తాపించడం వలన నట్టలు నశించి తద్వారా మూగజీవాలలో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విలేజ్ వెటర్నరీ అసిస్టెంట్ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

వసతి గృహాల్లో ఆకస్మిక తనిఖీ

బివిన్ కండ్రిగ : మండలానికి చెందిన వసతి గృహాలను గురువారం సాయంకాలం మండల విద్యాశాఖ అధికారి కె రవీంద్రనాథ్ ఆకస్మిక తనిఖీ చేశారు ఈ తనిఖీల్లో భాగంగా బీసీ వెనకబడిన తరగతుల వసతిగృహం, సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులు బాగా చదివి మంచి ఉత్తీర్ణత సాధించాలని, వాళ్లకు కావాల్సిన సామాగ్రిని ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. పౌష్టికాహారం అందిస్తున్నారా, లేదా అని ఆరా తీశారు. సాంఘిక సంక్షేమ వసతి గృహంలో విద్యార్థుల శాతం తక్కువగా ఉండని, దీనికి కారణం వసతిగృహం అధికారి నిర్లక్ష్యమేనని మండిపడ్డారు. శుక్రవారం సాయంత్రం మళ్లీ వస్తానని, హాజరుపట్టీలో ఉన్న శాతం లేకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

11న జాతీయ లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయాలి

పుత్తూరు టౌన్ : ఈనెల 11న జరిగే జాతీయ లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయాలని పుత్తూరు మండల న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు, సీనియర్ సివిల్ జడ్జి ఎస్‌సి రాఘవేంద్ర పేర్కొన్నారు. గురువారం న్యాయవాదులతో కోర్టు ఆవరణలో సమావేశం నిర్వహించారు. లోక్‌అదాలత్ తీర్పు అంతిమ తీర్పు అని, దానిపై అప్పీలు ఉండదని తెలిపారు. అన్ని రకాల సివిల్ కేసులు రాజీ చేసుకోవచ్చన్నారు. ఈ సమావేశంలో లీలాశ్యాం సుందరి, వి.గోపాలక్రిష్ణ, దామోదర్‌రెడ్డి పాల్గొన్నారు.

మీటర్ల మంజూరులో లంచాల షాక్

ప్రజాశక్తి - గూడూరు

విద్యుత్ వినియోగదారుల ఇళ్లకు మీటర్లు మంజూరు చేసేందుకు ఎపి ఎస్‌పిడిసిఎల్ ఇఇ ఇస్మాయిల్ సిఫార్సు చేసినా కిందిస్థాయి సిబ్బంది లంచాల షాక్ ఇస్తున్నారని యునైటెడ్ ఫోరం జాతీయ అధ్యక్షులు రవి రాఘవేంద్ర డిమాండ్ చేశారు. అవినీతికి పాల్పడుతున్న ఎఇ మల్లికార్జునరావు, ఎడిఇ ప్రసాద్‌రావులను సస్పెండ్ చేయాలని కోరారు. గురువారం ఎడిఇ, ఎఇలకు వ్యతిరేకంగా నిరసన దీక్ష చేపట్టారు. ఉద్దాల మణికుమార్, గోపాల్, సర్వేపల్లి మురళి పాల్గొన్నారు.

పొదుపు రుణాలను సకాలంలో చెల్లించాలి

కోట : పొదుపులో తీసుకున్న రుణాలను సకాలంలో బ్యాంకులో జమ చేయాలని వైఎస్ఆర్ క్రాంతి పథం ఎపిఎం రత్నయ్య అన్నారు. గురువారం కోట బమండలంలోని వైఎస్ఆర్ క్రాంతి పథం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పొదుపు గ్రూపు సభ్యులు గతంలో పొందిన రుణాలను సకాలంలో జమ చేయాలన్నారు.

జెవివి ఆధ్వర్యంలో గర్భిణులకు భోజనం పంపిణీ

గూడూరు రూరల్ : జనవిజ్ఞాన వేదిక, టమోటా మర్చంట్ సెల్వం దాతృత్వంలో గూడూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో గురువారం నిరుపేద గర్భిణీలకు భోజనం పంపిణీ చేశారు. సూపరింటెండెంట్ డాక్టర్ రామకృష్ణారావు పాల్గొన్నారు. జెవివి వైస్ ప్రెసిడెంట్ చెంచునారాయణ మాట్లాడుతూ జెవివి ఆధ్వర్యంలో తొమ్మిదేళ్లుగా ఈ కార్యక్రమం చేస్తున్నామన్నారు. దాతగా వ్యవహరించిన సెల్వంను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో చెంచునారాయణ, పురుషోత్తమరావు, కటకం శ్రీను, విష్ణు, సాయి తదితరులు పాల్గొన్నారు



రీసర్వేపై అభ్యంతరాలు తెలపండి

ఓజిలి : జగనన్న భూ హక్కు, భూ రక్ష పథకంలో భాగంగా జరిగిన రీ సర్వేపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే రైతులు తెలియజేయాలని ఓజిలి తాహాశీల్దార్ డి.లాజరస్ రైతులకు సూచించారు. మండలంలోని వెంకటరెడ్డిపాలెం సచివాలయం పరిధిలోని భత్తలాపురం గ్రామంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న శాశ్వత భూహక్కు భూ రక్షా పథకంలో రీ సర్వే లో భాగంగా నమోదు చేసిన సర్వే రికార్డులపై భూ యజమానులు వారి వారి భూముల గురించి అభ్యంతరాలు తెలియజేసేందుకు గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆర్ ఓ ఆర్ డ్రాఫ్ట్ రిజిస్టర్ ఏవైనా అభ్యంతరాలు ఉన్న యెడల ఈ గ్రామ సభలో తెలుపుకోవచ్చని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమములో రీ సర్వే డిటి. మధుసూదన్ రాజు ,వీఆర్వో ప్రసన్నకుమార్ , సర్వేయర్ షేక్. నాగూర్ , వైసిపి నాయకులు ధనంజయరెడ్డి , కాకాని రవి పాల్గొన్నారు.

90వేల మొక్కలు నాటిన అపోలో ఫౌండేషన్

ప్రజాశక్తి -తిరుపతి సిటి



అపోలో హాస్పిటల్స్ గ్రూప్ ఫౌండర్ ఛైర్మన్ డాక్టర్ ప్రతాప్ సీ రెడ్డి 90 వ పుట్టిన రోజు వేడుకలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 90వేల మొక్కలను నాటేందుకు ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌తో అపోలో హాస్పిటల్స్ ఫౌండేషన్ చేతులు కలిపింది. ఈ కార్యక్రమం ద్వారా కార్బన్ ఉద్గారాలను గణనీయంగా తగ్గించడంతో పాటుగా జంతుజాలానికి తగిన ఆవాసాలను కల్పించడం, స్థానిక కమ్యూనిటీలకు మెరుగైన గాలిని అందించడం లక్ష్యంగా చేసుకున్నారు. అపోలో హాస్పిటల్స్ సీఎస్ఆర్ వైస్ ఛైర్ పర్సన్ ఉపాసన కామినేని కొణిదెల మాట్లాడుతూ హరిత భవిష్యత్‌కు అర్థవంతమైన తోడ్పాటునందిస్తూ తమ ఛైర్మన్ 90 వ పుట్టిన రోజు వేడుకలను జరుపుకునే అవకాశం రావడం సంతోషమని అన్నారు. 90వేల మొక్కలను అరగొండ చుట్టు పక్కల ప్రాంతాలలో నాటనున్నారు.

పేరూరు పంచాయతీలో మోహిత్‌రెడ్డి పాదయాత్ర

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

తిరుపతి రూరల్ ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మహా పాదయాత్ర గురువారం పేరూరు పంచాయతీలో అట్టహాసంగా ప్రారంభమైంది. పంచాయతీలో గడప గడపకు మహాపాదయాత్ర కార్యక్రమంలో భాగంగా ముందుగా వినాయకస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంపీపీ మోహిత్ రెడ్డి. మహా పాదయాత్ర ప్రారంభించారు. అంతకుముందు ఎంపీపీ మోహిత్ రెడ్డికి సర్పంచ్ దామినేటి కేశవులు, ఉప సర్పంచ్ పొట్టిరెడ్డి గారి పరంధామరెడ్డి, ఎంపిటిసి మూలం చంద్రమోహన్ రెడ్డి (మూలం బాబు), పార్టీ డివిజన్ అధ్యక్షులు చెంచు మోహన్ యాదవ్, వైఎస్ఆర్ సీపీ నాయకులు జానకిరామిరెడ్డి ఆధ్వర్యంలో గజ మాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి లు విడుదల మాధవరెడ్డి, యశోద, జెడ్పీటీసీ రత్నమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు పార్లపల్లి దామోదర్ రెడ్డి పాల్గొన్నారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు

బిఎన్ కండ్రిగ : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిని డాక్టర్ కే మాధవి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి సురక్షిత మాతత్వ అభయాన కార్యక్రమం నిర్వహించారు. ఐదు నుండి తొమ్మిది నెలల మధ్య కాలంలో గల గర్భవతులను పరీక్షించి జాగ్రత్తలు వివరించారు. ప్రతి గర్భవతి మూడు నెలల్లోపు ఏఎన్ఎం దగ్గర నమోదు చేసుకోవాలని, మొదటి గర్భవతులకు ప్రధానమంత్రి మాతత్వ వందన యోజన కింద నమోదు చేసుకుంటే 5వేల రూపాయలు డి. బి. టి ప్రత్యక్ష నగదు బదిలీ కింద గర్భవతి బ్యాంక్ అకౌంట్లో వేయనున్నట్లు తెలిపారు. ఆసుపత్రిలో కాన్పు అయితే జనని సురక్ష యోజన కింద 1000 ఇస్తామని, వైఎస్సార్ ఆసరా కింద 4,000 ఇస్తారని, తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దివాకర్, సూపర్వైజర్ సుబ్రమణ్యం పాల్గొన్నారు.

పాఠశాల తనిఖీ

దొరవారిసత్రం : మండల పరిధిలోని మావిళ్ళపాడు గ్రామ పరిధిలో ఉన్న ప్రాథమిక పాఠశాలను గురువారం ఎంఈఓ మస్తానయ్య తనిఖీ చేశారు ఈ సందర్భంగా పాఠశాల రికార్డులను మధ్యాహ్నం భోజనం పథకం యొక్క రికార్డులను పరిశీలించారు. ప్రభుత్వం అమలు చేసిన మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని నిర్వాహకులకు తెలియజేశారు విద్యార్థులకు అందించే భోజనములో నాణ్యత లేకపోతే అట్టి వారిపై చర్యలు తప్పవని ఎంఈఓ తెలిపారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనాన్ని తిన్నారు. మెనూ ప్రకారం రుచికరంగా ఉందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రభావతి ఉన్నారు.



విడిది మండపానికి స్థలం కేటాయింపు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

పట్టణ శివారు ప్రాంతమైన రాజీవ్ నగర్ లో శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల గిరి ప్రదక్షిణ విడిది మండపం నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని గురువారం రెవెన్యూ అధికారులు కేటాయించారు. స్థానిక రాజనగర్లోని ఓవర్ హెడ్ ట్యాంకు వద్ద సర్వే నం.414లో ఉన్న సుమారు 3 సెంట్ల ప్రభుత్వ స్థలం ఉంది. ఆ స్థలంలో కాలనీవాసులు దాదాపు 15 సంవత్సరాలుగా స్వామీ అమ్మవార్ల గిరి ప్రదక్షిణ రోజు విడిది కేంద్రాన్ని ఏర్పాటు చేసుకుని పూజలు చేస్తున్నారు. అయితే ఓ వ్యక్తి ఆ స్థలాన్ని ఆక్రమించి ఇంటి నిర్మాణం చేపట్టబోగా స్థానికులు అడ్డుకున్నారు. ఆ విషయాన్ని రెవెన్యూ, ఆలయాధికారులకు ఫిర్యాదు చేశారు. స్పందించిన ఆర్డీవో రామారావు వెంటనే విచారణ జరిపి సదరు స్థలాన్ని విడిది మండపానికి కేటాయించాలని శ్రీకాళహస్తి తహశీల్దార్ జరీనాకు ఆదేశాలు జారీ చేశారు. ఆ మేరకు వీఆర్వో బాలమురళి గురువారం విచారణ జరిపి అక్రమిత స్థలాన్ని విడిది మండపానికి కేటాయించారు.

మాస్టర్ ప్లాన్ రోడ్ల పురోగతిపై సమీక్ష

తిరుపతి టౌన్: నగరపాలక సంస్థ పరిధిలో ఏర్పాటు చేస్తున్న మాస్టర్ ప్లాన్ రోడ్ల నిర్మాణ పురోగతిపై టౌన్ ప్లానింగ్ అధికారులతో గురువారం కమిషనర్ అనుపమ అంజలి సమీక్షించారు. నగరపాలక సంస్థ లోని కమిషనర్ ఛాంబర్ లో నిర్వహించిన సమావేశంలో ఎక్కడెక్కడ ఏ సమస్యలు ఉన్నాయని మ్యాప్ ద్వారా పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో వాహనచోదకులను , ప్రజలకు ట్రాఫిక్ సమస్యలు లేకుండా చేసేందుకు యుద్ధప్రాతిపదికన మాస్టర్ ప్లాన్ రోడ్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. రోడ్ల మధ్యలో అక్కడక్కడా ఇంకా తొలగించని విద్యుత్ స్తంభాలు వెంటనే తొలగించేలా చర్యలు తీలుకోవాలన్నారు. అదనపు కమిషనర్ సునీత, ఏసిపి షణ్ముగం, టి.పి.ఎస్. సాయి లీల, టిపిబిఓ ధర్మరాజు, టౌన్ ప్లానింగ్ సెక్రెటరీ లు ఉన్నారు.